విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 26, డిసెంబర్ 2024

సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వహించండి

చట్టాలు వైద్యులకు వ్యతిరేకం కాదు
డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి..
ప్రముఖ న్యాయవాది చల్లా అజయ్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ, లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ సంయుక్త నిర్వహణలో మధుమణి నర్సింగ్ హోమ్ సమావేశ భవనంలో "సైబర్ నేరాలు- జాగ్రత్తలు", "సైబర్ చట్టాలు", "వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు - తీసుకోవలసిన జాగ్రత్తలు" అన్న అంశాలపై వైద్యులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ కలిసి సదస్సు నిర్వహించడం జరిగింది. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, లీగల్ ఎయిడ్ సొసైటీ సర్వీస్ అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది జిల్లా అజయ్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, నంద్యాల సైబర్ క్రైమ్ పోలీసు అధికారి మారుతి శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్.పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రులపై వైద్యులపై రోగి బంధువులు దాడి చేసిన సందర్భాలలో చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని, వైద్యులు రోగులకు తమ వంతు సేవలు నిరంతరం అందించాలని కోరారు. ప్రముఖ హైకోర్టు న్యాయవాది చల్లా అజయ్ కుమార్ మాట్లాడుతూ రోగి క్షేమం దృష్ట్యా, వైద్యపరమైన నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా, తమ శక్తి సామర్థ్యాల మేరకు వైద్యం అందించినప్పటికీ తగిన ఫలితాలు రానప్పుడు వైద్యులపై ఎటువంటి నిర్లక్ష్య ఆరోపణలు న్యాయస్థానాలలో నిలబడవన్నారు. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టాన్ని బలోపేతం చేయాలని, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు అందినప్పుడు, సుప్రీంకోర్టు తీర్పులు, చట్టాలకు అనుగుణంగా అనుసరించాల్సిన నిర్దిష్ట విధి విధానాలు రూపొందించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై నంద్యాల సైబర్ క్రైమ్ పోలీస్ అధికారి మారుతి శంకర్ సైబర్ చట్టాల గురించి న్యాయవాది పరమ గీతారావు, వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు, వైద్య పరమైన జాగ్రత్తలు అన్న అంశంపై న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ మాలిక్ భాష మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా వైద్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర ఐఎంఏ మహిళా వైద్య విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మి సౌజన్య,నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ వసుధ,లీగల్ ఎయిడ్ సర్వీస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు రణ్ దీప్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మనోజ్, కార్యదర్శి భరత్, సంయుక్త కార్యదర్శి హిమబిందు, కోశాధికారి ప్రసాద్ అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను రాజకీయం చేయడం తగదు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ఇటీవల నూజివీడులో జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణను రాజకీయ చేయడం టిడిపి నేతలకు తగదని ఏపీ రాష్ట్ర కల్లుగీత సంఘం ఉపాధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా గౌడ్ సంఘం ఉపాధ్యక్షులు దొంత విజయ్ శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, బలహీనవర్గాల ముద్దుబిడ్డ సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణను రాజకీయ పార్టీలకు అతీతంగా నిర్వహించారన్నారు. గౌతు లచ్చన్న మనవరాలు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, లచ్చన్న ప్రియ శిష్యుడు మాజీ ఎంపీ ప్రస్తుత ఏపీ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, బీసీ మంత్రి పార్థసారథి పాల్గొన్నారని వారి పిలుపుమేరకు రాష్ట్రం నలుమూలల నుండి గౌడ్ సంఘం నాయకులు కార్యకర్తలు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున నూజివీడుకి తరలివచ్చారని, అలాగే రాజకీయ పార్టీలకతీతంగా జరుగుతున్న విగ్రహావిష్కరణ కాబట్టి మాజీమంత్రి జోగి రమేష్‌తో పాటు, తనతో పాటు కొంతమంది ముఖ్యమైన నేతలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ సభలో మాజీ మంత్రి జోగి రమేష్ ప్రసంగంలో సర్దార్ గౌతు లచ్చన్నను గుర్తించి హైదరాబాద్ నడిబొడ్డులోని వేలాదిమందితో సభ నిర్వహించి రవీంద్రభారతిలో గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ చేసిన ఏకైక ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారన్నారు.దీనిని జీర్ణించుకోలేని టిడిపి అధిష్టానం బీసీ నాయకులను ఎమ్మెల్యేలను మంత్రులను జోగి రమేష్ ను ఎందుకు సభకు ఆహ్వానించారని, క్షమాపణలు చెప్పాలన్నడం సరికాదన్నారు. పార్టీలకతీతంగా జరిగిన విగ్రహావిష్కరణలో అందరూ పాల్గొంటారని రాద్ధాంతం చేయడం తగదని ఆయన తెలిపారు.

బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కోయలకుంట్లలో సోమవారం ఏఎస్కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఆహ్వాన ప్రాంతీయ బాక్సింగ్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు 11 మంది వివిధ వయసు కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళారాధన కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ విజేతలకు శిక్షణ ఇచ్చిన సర్దారఖాన్, షానవాజ్ ఖాన్ లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్‌లో చిన్నారులు ఆసక్తి కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొనడానికి అవసరమైన తర్ఫీదు పొంది, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఖాన్, కార్యవర్గ సభ్యుడు షానవాజ్ ఖాన్, పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాతో నేరాలను అరికడతాం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంతో పాటు , పరిసర పొలాల్లో డ్రోన్ కెమెరాను ఉపయోగించి నేరాలను అరికట్టే చర్యలను తీసుకుంటున్నట్లు వెలుగోడు ఏఎస్ఐ షేషా వలి తెలిపారు. డ్రోన్ కెమెరా గురించి ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేకండి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గుండె, ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తున్నట్లు పెండకండి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిరాం హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా బి.పి,షుగర్, ఈసీజీ ఉచిత డాక్టర్ల కంట్రైజేషన్ సౌకర్యం కలదు అన్నారు.పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భార్గవ్ రామ్‌ను కలిసిన పీపీ శివప్రసాద్ రావు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది బత్తిన శివప్రసాద్ రావు నియామకమైన సందర్భంగా బుధవారం ఆళ్లగడ్డ తాలుకా టిడిపి నాయకులు భార్గవ్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భార్గవ్ రామ్ కు శివ ప్రసాదరావు సాలువ కప్పి పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది. పిపిగా నియమితుడైన బత్తిన శివప్రసాద్ రావు కి టీడీపీ నాయకులు భార్గవ్ రామ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా ఎవరైనా ఫ్లెక్సీల,బ్యానర్ల ఏర్పాట్లకు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూనూతనసంవత్సరం, సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని గ్రామాల్లో ప్రజలు ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే చర్యలు కప్పవని అన్నారు. ఎవరైనా ప్రజలు ఏర్పాటు చేయదలిస్తే సంబందిత పంచాయితీ అధికారుల అనుమతి తీసుకుని వారు సూచించిన ప్రదేశాలలో ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా కాకుండా ఎక్కడ పడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసిన యెడల లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ చార్జీల తగ్గుదలకు పోరుబాట

ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలంలోనే ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిందని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రభుత్వాన్ని మెడలు వంచేందుకు వైఎస్ఆర్సిపి చేపడుతున్న పోరు బాటలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైఎస్ఆర్ సిపి నాయకులు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 27న పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైఎస్ఆర్ పార్టీ నాయకుల సమక్షంలో కరెంటు చార్జీల బాదుడుపై వైయస్సార్సీపి అనే పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, చైర్ పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి విద్యుత్ వినియోగదారులపై పెను భారాన్ని మోపారన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కంటే టిడిపి కూటమి ప్రభుత్వం మరింత మేళ్లను చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని, అయితే ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు వమ్ముచేసి దగా చేశారని విమర్శించారు. కూటమి నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టి మోసం చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, అబద్ధాలతో అధికారంలో ఉండి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపారని ఆరోపించారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రజలతో, ప్రజల కోసం ఉండే నాయకుడని, జననేత జగనన్న నాయకత్వంలో తామంతా నడుస్తున్నామని తెలిపారు. ఈ పోరు బాటలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విద్యుత్ వినియోగదారులు, ప్రజానీకం హాజరై కూటమి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, శశికళ రెడ్డి, కౌన్సిలర్స్ విజయభాస్కర్, మేస చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,చంద్ర శేఖర్ రెడ్డి, వార్డు వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ ,జాకీర్ హుస్సేన్, సాయిరాం రెడ్డి టీవి రమణ పున్న శేషయ్య ,ఎద్దు రవి, శంకర్ నాయక్ ,ఖాసిం, టైలర్ శివ, చింతా శ్రీనివాసులు, రామచంద్రుడు, కాల్వ నాగరాజు ,సోమశేఖర్ రెడ్డి, జలీల్ ,పైలెట్ క్రైప గోపాల్ రెడ్డి, శ్రీరాములు,సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇజ్ తెమ పనులు పరిశీలన

ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు, నంద్యాల జిల్లా లో తబ్లిగీ ఇస్తమా ఏర్పాట్లు కోసం పరిశీలించడానికి వెళ్లిన ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అక్కడ తబ్లిగీ జామాత్ అమీర్ సాబ్ మరియు ఇస్తమా ఇంచార్జ్ ఎం హబీబుల్లా, ముత్తు నూర్ సాబ్, మౌలానా జబిబుల్లా తదితరులను కలిసి అక్కడ జరగబోయే తబ్లిగి ఇస్తమా కార్యక్రమం గురించి పరిశీలిస్తూ అక్కడికి వచ్చే జనాభాకి ఎటు వంటి ఇబ్బంది కలగకుండా మంచి సేవ అందించాలి అని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆంధ్ర రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మైనారిటీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఇక్కడ జనవరి 7,8,9, 2025న జరగబోయే తబ్లిగి ఇస్తమా కొరకు కృషి చేస్తున్నా ఆత్మకూరు వాసులు ఇషాక్ అహ్మద్ సాబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ప్రణాళిక మేరకు చాలా కృషిచేసి మైదానంలో దాదాపు 250 ఎకరాల భూమిని స్వీకరించి ఇస్తమా కొరకు అతివేగంగా పనులు జరుపుతున్నందున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలలో మానవత్వం మరియు మంచితనం రావాలి. చెడుతనం తొలగించాలి అని ఒక గొప్ప ఆలోచనతో ఆత్మకూరులో ఒక భారీ తబ్లిగి ఇస్తమా అల్లా ఆదేశాల ప్రకారం చేస్తున్నామని ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారు. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కర్నూలు ఇస్తమా కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఈసారి కూడా మూడు దినాలు ఇస్తమా కోసం స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభ్యర్థనతో మొత్తం రెండు కోట్ల రూపాయలు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కేటాయించారు. ఆర్థికంగా రాష్ట్రం నష్టంలో ఉన్నా కూడా అన్ని వర్గాలను మతాలను సమానంగా చూసుకునే నాయకుడు ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ముస్లిం సమాజం తరపున ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డికి , రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖ మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్‌కి కృషితో ఈ నిధులు కేటాయించడం వలన వారికి కూడా ముస్లిం సమాజం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా తమ వంతు ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ కూడా అయన ధన్యవాదాలు తెలియజేశారు.

హిజ్రా మాయలో..
తల్లిదండ్రులను పోగొట్టుకున్న యువకుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : హిజ్రా మాయలో పడి తల్లిదండ్రులను పోగొట్టుకున్న నంద్యాలకు చెందిన యువకుడు సుధీర్. నంద్యాలలో హిజ్రాతో కొడుకు ఎఫైర్ ఉండడంతో తల్లిదండ్రులు నచ్చచెప్ప చూసినా వినకపోవడంతో, అతన్ని హిజ్రాకు 2 నెలల పాటు దూరం చేశారు. దీంతో హిజ్రాలు సుధీర్ తల్లిదండ్రుల షాపు వద్దకు వచ్చి వేధించారు.హిజ్రాల వేధింపులు భరించలేక సుధీర్ తల్లిదండ్రులు సుబ్బరాయుడు, సరస్వతి చిన్న చెరువు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తల్లి సరస్వతీ మృతి చెందగా కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరగానే సుబ్బరాయుడు మృతి చెందాడు. కొడుకు సుధీర్ హిజ్రా మున్నీని వివాహం చేసుకుంటాననంటే వ్యతిరేకించినందుకు సుబ్బరాయుడు ఇంటిపై హిజ్రాలదాడి, వేధింపులతో మన స్థాపానికి గురైనట్లు సుబ్బరాయుడు, బంధువులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టున తెలిపారు.

మండల కమిటీ అధ్యక్షులకు సన్మానం

విశాలాంధ్ర - చాగలమర్రి : తెలుగు గంగ సాగునీటి సంఘం మండల కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఐటీడీపీ తాలుకా ఉపాధ్యక్షులు శజ్ఞారెడ్డికి బుధవారం ఘన సన్మానం లభించింది. చాగలమర్రి పట్టణంలోని టిడిపి నంద్యాల జిల్లా స్పోకపర్సన్ సల్లానాగరాజు ఆధ్వర్యంలో శగ్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో ఎన్నికవ్వడం జరిగిందన్నారు. మండలంలోని రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి ఉసేన వల్లి, గుత్తినరసింహులుబీ వీరంరెడ్డి బాస్క్రెడ్డి, టైలర్ బాషా, అమీర్, చోటు, లక్ష్మీనారాయణ, పీరయ్య, బాల దస్తగిరి, వెంకటయ్య, మహేంద్రాచారి, సమ్మద్, రమణ పాల్గొన్నారు.

అహోబిలంలో ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ప్రహ్లాద వరదున్ని మోహిని అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాస పూజల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నంద్యాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి నుండి పలు చర్చిలను సుందరంగా అలంకరించారు. అర్ధరాత్రి నుండే క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాల నూనెపల్లె హరిజనవాడ సిఎస్ఐ చర్చి పాస్టేట్ 4 నందు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్టియన్ సోదరులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. పాస్టర్ క్రీస్తు జననం గురించి వివరించారు. అనంతరం ముఖ్యఅతిథి ఎన్ఎండి ఫిరోజ్‌ను ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, రవికుమార్, స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరులు క్రిస్మస్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించుకున్నారు. క్రీస్తు పుట్టుక సందర్భంగా క్రిస్టియన్ సోదరులు తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంతోపాటు సొదర దీన్నే, ఆమదాల, గులదుర్తి, పొట్టిపాడు, వల్లంపాడు, కలుగొట్ల వివిధ గ్రామ ప్రజలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున చర్చిలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని కొలిమిగుండ్ల బెలుం, బెలుం సింగవరం,కలవటాల,అంకిరెడ్డిపల్లి,తుమ్మలపెంట,అబ్దుల్లాపురం, తోలమడుగు,తిమ్మనాయుని పేట,నందిపాడు,కోటపాడు, పెద్ద వెంతుర్ల, ఇటిక్యాల తదితర గ్రామాలలోని అందంగా ముస్తాబు చేసిన చర్చిలలో పాస్టర్లతో కలిసి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మానవాళి రక్షణార్థమై క్రీస్తు ఉదయించెను

రుద్రవరం : సర్వ మానవాళి రక్షణార్థమై ఏసుక్రీస్తు పశువుల పాకలో ఉదయించినాడని రుద్రవరం సిఎస్ఐ సంఘ పాస్టర్ సురేష్ బాబు అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని కోటకొండ ,పెద్ద కంబలూరు ,యల్లావత్తుల, పేరూరు ,చిన్న కంబలూరు,నరసాపుం, చందలూరు, మందలూరు ,తిమ్మనపల్లి, రుద్రవరం గ్రామాలలోని చర్చిలను విద్యుత్ దీపాలతో సంఘస్తులు అలంకరించారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక సంఘ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో మేల తాళాల మధ్య మానసంచాలు పేలుస్తూ సిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అనంతరం బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలలో ప్రభు భోజన ఆరాధన ప్రత్యేక ప్రార్థనలను ఆయా పాస్టర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ సురేష్ బాబు, పరకటి జాన్‌లు క్రిస్మస్ విశిష్టతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన, నడిచిన మార్గాలలో సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సంఘస్తులకు బోధించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను క్రీడలను ఘనంగా నిర్వహించారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ : పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థన నిర్వహించేందుకు వచ్చిన క్రిస్టియన్ సోదర, సోదరిమణులకు ఆయన శుభాకాం క్షలు తెలియజేశారు. గంగుల ప్రార్థనలో పాల్గొన్నారు. సిఎస్ఐ చర్చ్ సంఘ పెద్ద లు మాజీ ఎమ్మెల్యే గంగుల నానిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, మాదం కిషోర్, మాదం చెన్నయ్య, మునిసిపల్ కో అప్షన్ మెంబర్ రమేష్ గౌడ్, వైకాపా నాయకులు ఆజాద్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 26, డిసెంబర్ 2024

కర్నూలు నగరంలో సీపీఐ శత వసంత ఉత్సవాలకు ముస్తాబైన సీఆర్ భవన్ వాడవాడల తోరణాలతో,ఫ్లెక్సిలతో ఎర్రజెండాలతో ఎరుపెక్కించారు. నేడు వాడవాడల ఎగరనున్న ఎర్రజెండా...

సీ.ఆర్.భవన్ కార్యదర్శి రమేష్ మృతి

సీపీఐ జిల్లా సమితి సంతాపం..

విశాలాంధ్ర - కర్నూలు : పార్టీ కార్యాలయం కార్యదర్శి రమేష్ మృతి బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆయన మృతికి సంతాపం సానుభూతిని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి సీపీఐ జిల్లా కార్యాలయం సి.ఆర్.భవన్ కార్యదర్శిగా పనిచేస్తున్న రమేష్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరాడు. రమేష్ ఆసుపత్రిలో ఉన్న సమయంలోనే వాళ్ళ అమ్మ హిందూపురంలో మృతి చెందారు. దీనితో రమేష్ మరింత మానసిక వేదనకు గురయ్యాడు. రమేష్ అగ్రిగోల్డ్ ఏజెంట్గా పనిచేశాడు. అగ్రిగోల్డ్ కంపెనీ ఖాతాదారులకు డబ్బులు ఎగ్గొట్టి కుంభకోణానికి పాల్పడిన సమయంలో అగ్రిగోల్డ్ బాధితుల అసోసియేషన్ తరపున ఖాతాదారులకు డబ్బులు ఇవ్వాలని జరిగిన పోరాటాలలో క్రియాశీలకంగా పనిచేశాడు. అసోసియేషన్ లో పనిచేస్తూ, సీపీఐకి పరిచమయ్యారు. రమేష్ క్రమశిక్షణ,అంకితభావం పట్టుదల,ఉన్న వ్యక్తిగా పార్టీ గుర్తించి జిల్లా పార్టీ కార్యాలయం సి.ఆర్.భవన్ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఆరు సంవత్సరాల పాటు క్రమశిక్షణతో పనిచేశాడు. నిత్యం పార్టీ ఆఫీసుకు అందుబాటులో ఉంటూ పార్టీకి సేవలు అందించాడు. హఠాత్తుగా డిసెంబర్ మొదటి వారంలో అనారోగ్యానికి గురికావడం డిసెంబర్ 24వ తేదీ సాయంత్రం 4.30 గంటల సమయంలో హైదరాబాదులో మృతి చెందడం చాలా బాధాకరం రమేష్ మృతికి సీపీఐ జిల్లా సమితి తరపున ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీఆర్ భవన్ కార్యదర్శిగా గత 6 సంవత్సరాల నుండి పని చేస్తున్న రమేష్ మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న రమేష్ తల్లి ఇటీవలే మృతి చెందారు. ఒకవైపు అనారోగ్యంతో, మరోఆ వైపు తల్లి మరణంతో జీర్ణించుకోలేక మంగళవారం తుదిశ్వాస విడిచారు. రమేష్ మృతి కీ సీపీఐ, ప్రజాసంఘాలు, మహిళా, విద్యార్థి, యువజన సంఘాలు, విశాలాంధ్ర సిబ్బంది సంతాపం తెలిపారు.

సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి రమేష్ చిత్రప టానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ నగర కార్యవర్గ సభ్యులు భద్రకుమారు, సోమన్న, శాఖ కార్యదర్శి రామాంజ నేయులు, నీలకంఠప్ప, వెంకటేశు, రాముడు, సయ్యద్, తదితరులు నివాళు లర్పించిన వారిలో ఉన్నారు.

ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-పత్తికొండ : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏఐవై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారు మంచి, నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటు చేసిన పట్టణ సమితి సమావేశంలో వారు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, వాలంటీర్ వ్యవస్థను కొనసాగించి నెలకు రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు పూర్తయినా కూడా నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చింది లేదన్నారు. పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక : ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులుగా విజయ్,ఉపాధ్యక్షులుగా నవీన్,సమీర్, సూరి కార్యదర్శిగా అల్తాఫ్, సహాయ కార్యదర్శులుగా నజీర్, శ్రీను, భాష,కోశాధికారిగా ఫిరోజ్ తోపాటు 11మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

ఘనంగా మిరియాల వెంకట్రావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కాపు, బలిజ, తెలగ, ఒంటరి, తూర్పు కాపు, మున్నూరు కాపు కులాలను ఐక్య పరచి, రాజకీయ చైతన్యం తీసుకు వచ్చి జాతి ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన కాపునాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ మిరియాల వెంకట్రావు 84 వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక కర్నూలు నగర బలిజ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ 39 వార్డు కార్పొరేటర్ సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి మండ్లెం రవికుమార్ మాట్లాడుతూ జాతిని ఐక్యం చేసి చైతన్య పరచిన మహనీయుడు మిరియాల వెంకట్రావు సేవలు అపూర్వమని, వారికి జాతి యావత్తు సర్వదా ఋణపడి ఉంటుందని కొనియాడారు. హాజరైన సభ్యులు స్వర్గీయ వెంకట్రావుకు నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు సింగంశెట్టి సోమశేఖర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్ కుమార్, కోశాధికారి శైలేష్, కార్యవర్గ సభ్యులు శోభన్ బాబు, ప్రకాశ్ బాబు, అమర్ నాథ్, లక్ష్మీకాంతరెడ్డి, అనిమిరెడ్డి, పెద్ద స్వామి, సుధాకర్, రమేష్, సంజీవరెడ్డి, సుజాత, శ్రీ లక్ష్మి, జానకమ్మ, విజయలక్ష్మి, హేమలత, ఉమామహేశ్వరి,శివకుమార్,రామాంజినేయులు,కృష్ణుడు, రంగ నాయకులు,భాస్కర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని గవిగట్టు గ్రామంలో వెలసిన బంగారమ్మ అవ్వ, మారెమ్మ అవ్వ దేవతల నూతన శిలా విగ్రహాల ప్రతిష్టాపన, నూతన గోపుర కళశ ప్రతిష్టాపన మహో త్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి వేదపండితులు అమ్మవార్లకు దేవతా కళశాల స్థాపన, గణపతి పూజ, నవగ్రహశాంతి, అష్టదిక్పాలక పూజ, నవదుర్గల పూజ, వస్త్రాదివాసము, హోమం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాణ ప్రతిష్ట గావించి, పూర్ణాహుతి, నాకబలి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాల ప్రతిష్టాపన చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామ దేవతల ఉత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో వెలసిన మారెమ్మ, సుంకలమ్మ, దేవమ్మ, బంగారమ్మ, పెద్దమ్మ గ్రామ దేవతల దేవర ఉత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామ దేవతల విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగుతూ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా దేవాలయాల్లో ప్రతిష్టించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి కుంబాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజలను చల్లగా చూడాలని, శాంతి నెలకొనాలని, పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను గ్రామస్తులు వేడుకొన్నారు. గ్రామ దేవతల దేవర ఉత్సవం సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవార్ల కృపకు పాత్రులు అయ్యారు.

20 గ్రామాలలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో గురువారం 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్‌లోని గోనెగండ్ల మండలంలోని పెద్ద మర్రివీడు గ్రామం,నందవరం మండలంలోని జోహారపురం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని కందనాతి గ్రామం,కోసగి మండలంలోని సజ్జలగూడెం గ్రామం, కౌతాళం మండలంలోని పోడలకుంట గ్రామం,మంత్రాలయం మండలంలోని బసాపురం గ్రామం, ఆదోని మండలంలోని కపటి గ్రామం, కోసగి మండలంలోని ఎండపల్లి గ్రామం, హొలగుంద మండలంలోని హొళగుంద గ్రామం, కౌతాళం మండలంలోని మదిరి గ్రామం. కర్నూలు రెవెన్యూ డివిజన్లో ని ఓర్వకల్లు మండలంలోని తిప్పయ్య పల్లి గ్రామం, కల్లూరు మండలంలోని బస్తిపాడు గ్రామం, వెల్దుర్తి మండలంలో నర్లాపురం గ్రామం, కర్నూలు రూరల్‌లోని ఎదురూరు గ్రామం, పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని తుగ్గలి మండలంలోని తుగ్గలి గ్రామం, ఆలూరు మండలంలోని కమ్మరిచేడు గ్రామం, చిప్పగిరి మండలంలోని ఖాజాపురం గ్రామం, ఆస్పరి మండలంలోని తురువగల్ గ్రామం, హాలహర్వి మండలంలోని గుల్యం గ్రామం, జె కొసల్లి గ్రామం,లలో మొత్తము 20 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.

దేశ సైనికునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ కు చెందిన బొల్లం రామాంజనేయులు ఓ మధ్యతరగతి కుటుంబం లో జన్మించి దేశభక్తి మీద మక్కువ పెంచుకున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్య సించిన అనంతరం దేశం కోసం బిఎస్ఎఫ్ సైనిక దళంలో చేరాడు. రామాంజనేయులు దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పాకిస్తాన్ సైన్యంపై సింహం వలె యుద్ధం చేసి వారిని మట్టి కరిపించడం జరిగిందన్నారు. ఆయన ధైర్య సాహసాలు మెచ్చి, బిఎస్ఎఫ్ 60 వ వార్షికోత్సవంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతులమీదుగా రాష్ట్రపతి శౌర్య అవార్డు తో పాటు గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు. అవార్డు అందుకున్న రామాంజనే యులు స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా స్నేహితులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి విశాలాంధ్ర రిపోర్టర్ శేఖర్, మిత్రులు క్రాంతి కుమార్, జయరాముడు, రెహమాన్ బాష, అహ్మద్ భాష పాల్గొన్నారు

దర్గా అభివృద్ధికి సహకరిస్తాం

విశాలాంధ్ర - కౌతాళం : కౌతాళంలో వెలసిన జగద్గురు ఖాదర్ లింగ స్వామి పదవ ధర్మకర్త సయ్యద్ సాహెబ్ పీరు హుసేని చిస్తి (సాని ఖాదర్ లింగ) దర్గా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని టిడిపి నాయకులు, తుంగభద్ర ప్రాజెక్ట్ మండల చైర్మన్ టిప్పు సుల్తాన్, క్లస్టర్ శ్రీ ఇంచార్జ్ మాజీ సింగల్ విండో ఉపాధ్యక్షులు తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు, రాజానందు అన్నారు. బుధవారం సాని ఖాదర్ లింగ ఉర్సు మహోత్సవానికి జిల్లాలోని కురుగోడుకు వచ్చి దర్గాను సందర్శించి ప్రత్యేక ఫాథ్యాలు చేశారు దర్గా ధర్మకర్తలు జైనుల్ అబుద్దీన్,(పెద్ద మున్న తాత), సయ్యద్ ఖాజా పీర్ హుసేని చిస్తి (చిన్నమున్న) శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూఫీ సర్మస్త్ వంశస్థులు సయ్యద్ దూద్ భాషా శర్మస్త్ చౌదరి బసవరాజు, లింగన్న, పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి..

విశాలాంధ్ర - పెద్దకడబూరు : లోక కల్యాణం నిమిత్తం దేవుని కుమారుడు మనుష్య రూపంలో రక్షకుడు యేసుక్రీస్తు భూమిపై అవతరించాడని సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఆర్సీఎం చర్చి ఫాదర్ సంజీవ్ ంక్రిస్మస్ సందేశమిచ్చారు. బుధవారం పెద్దకడబూరు మండలంలోని బసలదొడ్డి, హెచ్ మురవణి, జాలవాడి, చిన్నతుంబళం, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా పెద్దకడబూరులో తెల్లవారు జామున క్రీస్తు పుట్టుక గురించి క్రైస్తవ భక్తి గీతాలతో క్రైస్తవ పాలెంలో భజన కార్యక్రమంతో వెళ్లి ప్రతి ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సాయంత్రం సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో క్రిస్మస్ వేడుకలలో భాగంగా ప్రత్యేక ప్రార్థన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెవరెండ్ ముత్తు మనోహర్ బాబు, ఫాదర్ సంజీవ్ మాట్లాడుతూ మానవాళి కోసం యేసుక్రీస్తు మనుష్య కుమారుడిగా కన్య మరియ గర్భాన జన్మించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రభోదించిన కరుణ, జాలి, దయ, క్షమాపణ వంటి గుణాలను అలవరచుకోవాలని హితవు పలికారు. సత్ప్రవర్తన కలిగి జీవించాలని కోరారు. అనంతరం సండే స్కూల్ డైరెక్టర్ మంచోది సంసోను ఆధ్వర్యంలో చిన్నారులు క్రీస్తు పుట్టుకకు సంబంధించిన నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ బొగ్గుల రోగన్న, కోశాధికారి ప్రసాద్, సంఘ పెద్దలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నేతలు....

పెద్దకడబూరులో సీఎస్ఐ, ఆర్సీఎం చర్చిలలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, డిస్ట్రిబ్యూటర్ కమిటీ - 4 చైర్మన్ నరవ రమాకాంతరెడ్డి హాజరయ్యారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. లోక కల్యాణం నిమిత్తం దేవుని కుమారుడు మనుష్య రూపంలో భూమిపై అవరించడాని, క్రీస్తు గుణాలను ప్రతి ఒక్కరూ అలవరచుకొని నడచుకోవాలని కోరారు. క్రైస్తవ సోదరులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట టీడీపీ నాయకులు కోడిగుడ్ల ఏసేపు, మల్లికార్జున, దశరథ రాముడు, మీ సేవ ఆంజనేయులు, బొగ్గుల తిక్కన్న, బొగ్గుల నరసన్న, ఆశన్న, స్వామిరాజు, ఆదాం, ఇమ్మానుయేలు, సిద్ధార్థ, దేవసహాయం, రామన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జననం మానవాళికి పర్వదినం

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్ : క్రీస్తు జననం మానవాళికి పర్వదినమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు పరిగెల మురళీకృష్ణ గారు అభిప్రాయపడ్డారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన క్రిస్మస్ పండుగ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కాంగ్రెస్ సాంస్కృతిక విభాగం మాజీ అధ్యక్షులు కురవ నాగశేషు ఏసుక్రీస్తు కీర్తనలు ఆలపించారు. అనంతరం మురళీకృష్ణ గారు మాట్లాడుతూ క్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగ దినమని ప్రేమ మార్గంలో ఎవరి మనసు అయిన జయించవచ్చని, తన జీవితం ద్వారా నిరూపించిన క్రీస్తు మార్గంలో నడుస్తూ.. సాటి మనిషికి మేలు చేయడమే మన ముందున్న కర్తవ్యమని, ప్రేమ, కరుణ, సహనం, త్యాగం, గుణాలు అలవాటు చేసుకుని జీవితాన్ని శాంతిమయం చేసుకుందామని తెలియజేశారు. సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు జన్మించిన రోజు ప్రపంచానికి పండుగ రోజు అని పేర్కొన్నారు. క్రీస్తు మార్గాన్ని అనుసరించే వారందరికీ ప్రేమ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు మురళీకృష్ణ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్ సీ బజారన్న, కె.సత్యనారాయణ గుప్త, ఎన్ చంద్రశేఖర్, ఎస్ ప్రమీల, డివి సాంబశివుడు, షేక్ ఖాజా హుస్సేన్, షేక్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, కె నాగశేషు, బి సుబ్రహ్మణ్యం డబ్ల్యూ సత్యరాజు, అక్బర్ అక్బర్, నరసింహులు, రుక్సాన మొదలగు వారు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుందలో బుధవారం క్రైస్తవ సోదరులు ఆయా చర్చల్లో క్రిస్మస్ పండుగను ఘనంగా జరిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చలకు క్రైస్తవ సోదరులు రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు అలాగే నక్షత్ర విద్యుత్ దీపాన్ని చర్చిలు, క్రైస్తవ సోదరులపై వేలాడదీశారు. క్రిస్మస్ సందర్భంగా చర్చిలు క్రైస్తవ సోదరి సోదరులతో కిటకిటలాడాయి క్రిస్మస్ సందర్భంగా హిందూ, ముస్లిం సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచశాంతి కోసం అందరూ కృషి చేయాలని ఏసుక్రీస్తు అడుగుజాడల్లో అందరూ నడవాలని శాంతిని ప్రసాదించిన యేసు క్రీస్తు అందరివాడు అని బోధించారు. ప్రార్థనలో ప్రసాదరావు, పల్లె ఈరన్న, ఫాదర్ ప్రభాకర్, నాగప్ప, సురేష్, వీరేష్, నందే ప్ప, నాగరాజ్, శీబ రాణి, పకీరప్ప, మంగమ్మ, కన్నారావు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా కల్లూరులో క్రిస్మస్

విశాలాంధ్ర - కల్లూరు : ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని క్రైస్తవులు భక్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ మేరకు మండల పరిధిలోని అర్బన్ 16 వార్డులలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మందిరాలలో క్రైస్తవ సోదరులు కుటుంబ సమేతంగా నూతన దుస్తులు ధరించుకొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో మాయ ప్రాంతాలలోని ప్రజాప్రతినిధులు పెద్దలు సంఘ కాపరులు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు. పండుగలను పరిష్కరించుకొని మందిరాల ఆవరణంలో అన్నదాన కార్యక్రమాలు కేక్ కటింగ్ దుస్తుల పంపిణీ తదితర వాటిని క్రైస్తవ సోదరులు తోటి వారికి అందించి భక్తిని చాటుకున్నారు.

ప్రార్థన మందిరాల్లో క్రీస్తు జనన ప్రార్థనలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో క్రిస్టమస్ సందర్భంగా ప్రతి చర్చిలలో క్రైస్తవులు క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోనీ రెవ రెండ్ పాస్టర్లు పోలకల్‌లో జాన్ మోజెస్, బెళగల్ లో చంద్రశేఖర్, కంభదహాల్‌లో వెంకట్రాముడు, గుండ్రవులలో బాబు, బ్రాహ్మణ దొడ్డిలో సిమోను, పలదొడ్డిలో ఆనందరాజు, గొల్లలదొడ్డిలో శాంసన్ ఇలా పలువురు ప్రభోదకులు పాపులను రక్షించ వచ్చిన క్రీస్తు, మానవాళి రక్షణకు శాంతికి, సమాధానం పరచుటకు ఈ లోకమునకు ఆయన మనిషిగా జన్మించి కృప చూపిన రాజు అని పాస్టర్లు బోధించారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని ప్రధాన మందిరాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి ఈ క్రిస్మస్ రోజున క్రైస్తవులు కొత్త వస్త్రాలు ధరించి, పిండి వంటలు చేసుకొని, పిల్లలు మరియు పెద్దలు అలాగే వృద్ధులు కలిసి ప్రార్థనా మందిరాలకు వెళ్లి ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా క్రీస్తూ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రార్థన మందిరాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రతి ఇంటి వద్ద క్రిస్మస్ స్టార్లను ఏర్పాటు చేసి భక్తి ప్రపత్తులతో క్రిస్మస్ వేడుకలను నిర్వహించుకున్నారు. మండలంలోని ఓర్వకల్లు,హుస్సేనాపురం,లొద్ది పల్లె, నన్నూరు, పూడిచెర్ల, మీడివేముల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, తదితర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. పాస్టర్లు చర్చలలో ఏసుప్రభు కరుణా ప్రేమ దాతృత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మనవాళ్ళకి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు మానవాళిని సత్య పదము వైపు నడిపించేలా ప్రభువు మార్గ నిర్దేశం చేశారని హిత బోధ చేశారు. అనంతరం క్రీస్తు జన్మ ఉత్తంతాన్ని పాస్టర్లు వివరించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రజలు చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేసుకున్నారు. ఏసుక్రీస్తు గీతాలతో పిల్లల ప్రదర్శించిన ఫలితాలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

ఘనంగా వాజ్‌పేయి జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర - హొళగుంద : మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి హొటల్ బిహారీ వాజ్పేయి 100 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆలూరు ఈడిగనరసింహ ప్రసాద్ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బూతు కమిటీ మరియు మండల కమిటీకి చెందినటువంటి మండల వైస్ ప్రెసిడెంట్ జాంటీ వీరేష్, మండల ప్రధాన కార్యదర్శిలు మహేషు ఉలిగన్న, శివరాజ్ చిన్న హ్యాట బూత్ కమిటీ అధ్యక్షులు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

భక్తిశ్రద్ధలతో...

క్రీస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని తడిగోపుల,లింగాపురం, జూపాడుబంగ్లా, తాటిపాడు, మల్లెం, తూడిచెర్ల,భాస్కరా పురం, 80బనూరు,తంగడంచ,పోతలపాడు గ్రామాలలో క్రైస్తవులు బుధవారం భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. క్రైస్తవులు తెల్లవారుజామున నుంచే ఆయా గ్రామాలలోని పురవీధులలో క్రీస్తు శిలువను భాజమంత్రిలతో పురవీధులలో ఇంటింటికి తిరిగారు. తెల్లవారుజామున నాలుగు గంటల ప్రాంతంలో ఆయా గ్రామాల్లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఆయా చర్చిలలో దైవ సందేశకులు దైవ సందేశం వినిపించారు. అనంతరం అయా గ్రామాలలో వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని, సి ఎస్ ఐ , ఏబీయం పాలెం నందు ఏబీయం సంఘం చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కు ఏబీయం పాలెం చెందిన టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నిమ్మకాయల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలెద్దుల రాజన్న, కాటేపోగు వంశీ,కాటేపోగు జాన్ తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. అనంతరం కౌన్సిలర్ చిన్న రాజు, జాకీర్ హుస్సేన్,భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిస్ ముర్తు జావలి , లాయర్ జాకీర్ హుస్సేన్ , లతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయసూర్య క్రిస్మస్ పర్వదిన ప్రత్యేక ప్రార్థన వేడుకల్లో ఆయన పాల్గొని క్రీస్తు సందేశాన్ని, ఆయన చూపిన మార్గాల్లో నడవాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఆదివప్ప,టిడిపి తెలుగు యువత ప్రవీణ్ రగడ,ప్రకాశం, చిన్న వంశీ, గుండెపోగు కిరణ్ ఏబీఎన్ పాలెం సంగస్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణ అధ్యక్షులు సాంబ శివ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజపేయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు.వాజ్‌పేయి ఒక రాజకీయవేత్త మాత్రమే కాదు రాజనీతిజ్ఞుడు గ్రామీణ సడక్ యోజన, సర్వ శిక్ష అభియాన్, ఫోఖ్రాన్ పరీక్షలతో భారత్‌ను ఒక శక్తిగా మార్చి, నిజమైన సుపరిపాలన ఎలా ఉంటుందో చూపిన మహానియుడి జయంతిని జరుపు కోవడం గర్వ కారణమని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్ర మాన్ని పురస్కరించుకొని సీనియర్ నాయకులు మోడీ భాష, విశ్వరూప చారి, వాజ్ పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గోపాల్ నూర్ భాషా, మహేష్ బాబు,అస్మతుల్లా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెలెక్ట్ మొబైల్స్‌లో అద్భుత ఆఫర్లు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలోని రబ్బాని కాంప్లెక్స్ ఎదురుగా సెలెక్ట్ మొబైల్స్‌లో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని అన్ని రకాల మొబైల్ ఫోన్లపై అద్భుత ఆఫర్లను ప్రకటిస్తున్నట్లు మేనేజర్ రాము తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫోన్ కేవలం రూ.10,999లకు, రూ. 18 వేలు విలువ గల వివో గిజి ఫోన్ కేవలం రూ. 12,999లకు వివో -20 లేటెస్ మొబైల్ బజాజ్ డీపి రూ.9,499లకు మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ ఫోన్, వీవో వి-40రేటెస్ట్ మొబైల్ బజాజ్ డీపీ కేవలం రూ.4.999 మాత్రమేనని, రూ.10 వేలు విలువ గల జిబి రామ్ స్మార్ట్ ఫోన్ కేవలం రూ.6,999లకు అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని రకాల మొబైల్ యాక్సెసరీస్ పై 40 శాతం డిస్కౌంట్, మొబైల్స్ కొనుగోటుపై బ్లూటూత్, ఇయర్ స్మార్ట్ వాచెస్, మరెన్నో బహుమతులు ఉన్నాయని తెలిపారు. అన్ని రకాల ఫైనాన్స్ ఇఎంఐ పద్ధతిలో లభించు అన్నారు. పట్టణ,గ్రామాల ప్రాంతాల ప్రజలు ఈ సెలెక్ట్ మొబైల్స్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాక్సింగ్ పోటీలలో పతకాలు సాధించిన క్రీడాకారులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కోయలకుంట్లలో సోమవారం ఏఎస్‌కె ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన ఆహ్వాన ప్రాంతీయ బాక్సింగ్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులు 11 మంది వివిధ వయసు కేటగిరీలలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళారాధన కార్యాలయంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవికృష్ణ విజేతలకు శిక్షణ ఇచ్చిన సర్దారఖాన్, షానవాజ్ ఖాన్ లను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ బాక్సింగ్‌లో చిన్నారులు ఆసక్తి కనపరచడం అభినందనీయమని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా పాల్గొనడానికి అవసరమైన తర్ఫీదు పొంది, నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అకాడమీ సంయుక్త కార్యదర్శి సర్దార్ ఖాన్, కార్యవర్గ సభ్యుడు షానవాజ్ ఖాన్, పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాతో నేరాలను అరి కడతాం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంతో పాటు , పరిసర పొలాల్లో డ్రోన్ కెమెరాను ఉపయోగించి నేరాలను అరికట్టే చర్యలను తీసుకుంటున్నట్లు వెలుగోడు ఏఎస్ఐ షేషా వలి తెలిపారు. డ్రోన్ కెమెరా గురించి ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : కోయిలకుంట్ల పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండేకండి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గుండె, ఉచిత కంటి వైద్యం నిర్వహిస్తున్నట్లు పెండకండి సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతిరాం హాస్పిటల్ వైద్య బృందం చే ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా బి.పి,షుగర్, ఈసీజీ ఉచిత డాక్టర్ల కంట్రిజేషన్ సౌకర్యం కలదు అన్నారు.పట్టణ ప్రజలు, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

భార్గవ్ రామ్‌ను కలిసిన పీపీ శివప్రసాద్ రావు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ 5వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా న్యాయవాది బత్తిన శివప్రసాద్ రావు నియామకమైన సందర్భంగా బుధవారం ఆళ్లగడ్డ తాలుకా టిడిపి నాయకులు భార్గవ్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భార్గవ్ రామ్ కు శివ ప్రసాదరావు సాలువ కప్పి పూలమాల వేసి సన్మానం చేయడం జరిగింది. పిపిగా నియమితుడైన బత్తిన శివప్రసాద్ రావు కి టీడీపీ నాయకులు భార్గవ్ రామ్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రమణయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర - రుద్రవరం : నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా ఎవరైనా ఫ్లెక్సీల,బ్యానర్ల ఏర్పాట్లకు అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూనూతనసంవత్సరం, సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని గ్రామాల్లో ప్రజలు ఎక్కడపడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేస్తే చర్యలు కప్పవని అన్నారు. ఎవరైనా ప్రజలు ఏర్పాటు చేయదలిస్తే సంబందిత పంచాయితీ అధికారుల అనుమతి తీసుకుని వారు సూచించిన ప్రదేశాలలో ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలా కాకుండా ఎక్కడ పడితే అక్కడ అనుమతి లేకుండా ఫ్లెక్సీ లు, బ్యానర్లు ఏర్పాటు చేసిన యెడల లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టిస్తే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ చార్జీల తగ్గుదలకు పోరుబాట

ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలంలోనే ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపిందని, పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు ప్రభుత్వాన్ని మెడలు వంచేందుకు వైఎస్ఆర్సిపి చేపడుతున్న పోరు బాటలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైఎస్ఆర్ సిపి నాయకులు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రజలపై విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని మోపుతున్న కూటమి ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 27న పార్టీ శ్రేణులు, ప్రజలతో సంయుక్తంగా ర్యాలీగా వెళ్లి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, వైఎస్ఆర్ పార్టీ నాయకుల సమక్షంలో కరెంటు చార్జీల బాదుడుపై వైయస్సార్సీపి అనే పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇషాక్ భాషా, చైర్ పర్సన్ మాబున్నీసా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఆరు నెలల కాలంలో రెండుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి విద్యుత్ వినియోగదారులపై పెను భారాన్ని మోపారన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కంటే టిడిపి కూటమి ప్రభుత్వం మరింత మేళ్లను చేస్తుందన్న నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారాన్ని కట్టబెట్టారని, అయితే ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు వమ్ముచేసి దగా చేశారని విమర్శించారు. కూటమి నాయకులు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టి మోసం చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, అబద్ధాలతో అధికారంలో ఉండి ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపారని ఆరోపించారు. వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా, ప్రజలతో, ప్రజల కోసం ఉండే నాయకుడని, జననేత జగనన్న నాయకత్వంలో తామంతా నడుస్తున్నామని తెలిపారు. ఈ పోరు బాటలో పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విద్యుత్ వినియోగదారులు, ప్రజానీకం హాజరై కూటమి ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, దేశం సుధాకర్ రెడ్డి, దాల్మిల్ అమీర్, శశికళ రెడ్డి, కౌన్సిలర్స్ విజయభాస్కర్, మేస చంద్రశేఖర్, ఆరిఫ్ నాయక్ ,చంద్ర శేఖర్ రెడ్డి, వార్డు వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ ,కిరణ్ కుమార్ ,జాకీర్ హుస్సేన్, సాయిరాం రెడ్డి టీవి రమణ పున్న శేషయ్య ,ఎద్దు రవి, శంకర్ నాయక్ ,ఖాసిం, టైలర్ శివ, చింతా శ్రీనివాసులు, రామచంద్రుడు, కాల్వ నాగరాజు ,సోమశేఖర్ రెడ్డి, జలీల్ ,పైలెట్ క్రైప గోపాల్ రెడ్డి, శ్రీరాములు,సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఇజ్ తెమ పనులు పరిశీలన

ఏపీ స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్..

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : ఆత్మకూరు, నంద్యాల జిల్లా లో తబ్లిగీ ఇస్తమా ఏర్పాట్లు కోసం పరిశీలించడానికి వెళ్లిన ఏపీ స్టేట్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనారిటీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అక్కడ తబ్లిగీ జామాత్ అమీర్ సాబ్ మరియు ఇస్తమా ఇంచార్జ్ ఎం హబీబుల్లా, ముత్తు నూర్ సాబ్, మౌలానా జబీబుల్లా తదితరులను కలిసి అక్కడ జరగబోయే తబ్లిగి ఇస్తమా కార్యక్రమం గురించి పరిశీలిస్తూ అక్కడికి వచ్చే జనాభాకి ఎటు వంటి ఇబ్బంది కలగకుండా మంచి సేవ అందించాలి అని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆంధ్ర రాష్ట్ర తెలుగు దేశం పార్టీ మైనారిటీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ఇక్కడ జనవరి 7,8,9, 2025న జరగబోయే తబ్లిగి ఇస్తమా కొరకు కృషి చేస్తున్నా ఆత్మకూరు వాసులు ఇషాక్ అహ్మద్ సాబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ప్రణాళిక మేరకు చాలా కృషిచేసి మైదానంలో దాదాపు 250 ఎకరాల భూమిని స్వీకరించి ఇస్తమా కొరకు అతివేగంగా పనులు జరుపుతున్నందున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలలో మానవత్వం మరియు మంచితనం రావాలి. చెడుతనం తొలగించాలి అని ఒక గొప్ప ఆలోచనతో ఆత్మకూరులో ఒక భారీ తబ్లిగి ఇస్తమా అల్లా ఆదేశాల ప్రకారం చేస్తున్నామని ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీస్ సెల్ అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ అన్నారు. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కర్నూలు ఇస్తమా కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఈసారి కూడా మూడు దినాలు ఇస్తమా కోసం స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభ్యర్థనతో మొత్తం రెండు కోట్ల రూపాయలు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు కేటాయించారు. ఆర్థికంగా రాష్ట్రం నష్టంలో ఉన్నా కూడా అన్ని వర్గాలను మతాలను సమానంగా చూసుకునే నాయకుడు ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ముస్లిం సమాజం తరఫున ఆంధ్ర రాష్ట్ర మైనారిటీస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు రాజశేఖర్ రెడ్డికి , రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖ మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్‌కి కృషితో ఈ నిధులు కేటాయించడం వలన వారికి కూడా ముస్లిం సమాజం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా తమ వంతు ఆర్థిక సహాయం అందించిన దాతలు అందరికీ కూడా అయన ధన్యవాదాలు తెలియజేశారు.

హిజ్రా మాయలో..
తల్లిదండ్రులను పోగొట్టుకున్న యువకుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : హిజ్రా మాయలో పడి తల్లిదండ్రులను పోగొట్టుకున్న నంద్యాలకు చెందిన యువకుడు సుధీర్. నంద్యాలలో హిజ్రాతో కొడుకు ఎఫైర్ ఉండడంతో తల్లిదండ్రులు నచ్చచెప్ప చూసినా వినకపోవడంతో, అతన్ని హిజ్రాకు 2 నెలల పాటు దూరం చేశారు. దీంతో హిజ్రాలు సుధీర్ తల్లిదండ్రుల షాపు వద్దకు వచ్చి వేధించారు.హిజ్రాల వేధింపులు భరించలేక సుధీర్ తల్లిదండ్రులు సుబ్బరాయుడు, సరస్వతి చిన్న చెరువు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో తల్లి సరస్వతీ మృతి చెందగా కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేరగానే సుబ్బరాయుడు మృతి చెందాడు. కొడుకు సుధీర్ హిజ్రా మున్నీని వివాహం చేసుకుంటాననంటే వ్యతిరేకించినందుకు సుబ్బరాయుడు ఇంటిపై హిజ్రాలదాడి, వేధింపులతో మన స్థాపానికి గురైనట్లు సుబ్బరాయుడు, బంధువులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టున తెలిపారు.

మండల కమిటీ అధ్యక్షులకు సన్మానం

విశాలాంధ్ర - చాగలమర్రి : తెలుగు గంగ సాగునీటి సంఘం మండల కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఐటీడీపీ తాలుకా ఉపాధ్యక్షులు శజ్ఞారెడ్డికి బుధవారం ఘన సన్మానం లభించింది. చాగలమర్రి పట్టణంలోని టిడిపి నంద్యాల జిల్లా స్పోకపర్సన్ సల్లానాగరాజు ఆధ్వర్యంలో శగ్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో ఎన్నికవ్వడం జరిగిందన్నారు. మండలంలోని రైతులకు సాగునీరు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొలిమి ఉసేన వల్లి, గుత్తినరసింహులుబీ వీరంరెడ్డి బాస్కరెడ్డి, టైలర్ బాషా, అమీర్, చోటు, లక్ష్మీనారాయణ, పీరయ్య, బాల దస్తగిరి, వెంకటయ్య, మహేంద్రాచారి, సమ్మద్, రమణ పాల్గొన్నారు.

అహోబిలంలో ధనుర్మాస పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ధనుర్మాస పూజలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం ప్రహ్లాద వరద స్వామి మోహిని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం ప్రహ్లాద వరదున్ని మోహిని అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ధనుర్మాస పూజల సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

నంద్యాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రాత్రి నుండి పలు చర్చిలను సుందరంగా అలంకరించారు. అర్ధరాత్రి నుండే క్రిస్మస్ పండుగ సందర్భంగా పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నంద్యాల నూనెపల్లె హరిజనవాడ సిఎస్ఐ చర్చి పాస్టేట్ 4 నందు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్టియన్ సోదరులందరికి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. పాస్టర్ క్రీస్తు జననం గురించి వివరించారు. అనంతరం ముఖ్యఅతిథి ఎన్ఎండి ఫిరోజ్‌ను ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు తాటికొండ బుగ్గ రాముడు, రవికుమార్, స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల : కోవెలకుంట్ల పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరులు క్రిస్మస్ జన్మదిన వేడుకలుఘనంగా నిర్వహించుకున్నారు. క్రీస్తు పుట్టుక సందర్భంగా క్రిస్టియన్ సోదరులు తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంతోపాటు సొదర దీన్నే, ఆమదాల, గులదుర్తి, పొట్టిపాడు, వల్లంపాడు, కలుగొట్ల వివిధ గ్రామ ప్రజలు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొలిమిగుండ్ల : మండల వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ వేడుకలను ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున చర్చిలకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని కొలిమిగుండ్ల బెలుం, బెలుం సింగవరం,కలవటాల,అంకిరెడ్డిపల్లి,తుమ్మలపెంట,అబ్దుల్లాపురం, తోలమడుగు,తిమ్మనాయుని పేట,నందిపాడు,కోటపాడు, పెద్ద వెంతుర్ల, ఇటిక్యాల తదితర గ్రామాలలోని అందంగా ముస్తాబు చేసిన చర్చిలలో పాస్టర్లతో కలిసి క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మానవాళి రక్షణార్థమై క్రీస్తు ఉదయించెను

రుద్రవరం : సర్వ మానవాళి రక్షణార్థమై ఏసుక్రీస్తు పశువుల పాకలో ఉదయించినాడని రుద్రవరం సిఎస్ఐ సంఘ పాస్టర్ సురేష్ బాబు అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలోని కోటకొండ ,పెద్ద కంబలూరు ,యల్లావత్తుల, పేరూరు ,చిన్న కంబలూరు,నరసాపురం, చందలూరు, మందలూరు ,తిమ్మనపల్లి, రుద్రవరం గ్రామాలలోని చర్చిలను విద్యుత్ దీపాలతో సంఘస్తులు అలంకరించారు. మంగళవారం అర్ధరాత్రి దాటాక సంఘ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో మేల తాళాల మధ్య మానసంచాలు పేలుస్తూ సిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. అనంతరం బుధవారం క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలలో ప్రభు భోజన ఆరాధన ప్రత్యేక ప్రార్థనలను ఆయా పాస్టర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ సురేష్ బాబు, పరకటి జాన్‌లు క్రిస్మస్ విశిష్టతను వివరిస్తూ ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన, నడిచిన మార్గాలలో సత్ప్రవర్తనతో నడుచుకోవాలని సంఘస్తులకు బోధించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను క్రీడలను ఘనంగా నిర్వహించారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గంగుల

ఆళ్లగడ్డ : పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థన నిర్వహించేందుకు వచ్చిన క్రిస్టియన్ సోదర, సోదరిమణులకు ఆయన శుభాకాం క్షలు తెలియజేశారు. గంగుల ప్రార్థనలో పాల్గొన్నారు. సిఎస్ఐ చర్చ్ సంఘ పెద్ద లు మాజీ ఎమ్మెల్యే గంగుల నానిని శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, గంగుల రామిరెడ్డి, మాదం కిషోర్, మాదం చెన్నయ్య, మునిసిపల్ కో అప్షన్ మెంబర్ రమేష్ గౌడ్, వైకాపా నాయకులు ఆజాద్ తదితరులు ఉన్నారు.